



# పొరుగింటి పుల్లకూర

**యస్. పురుషోత్తమాచార్య**

శ్యామలరావులో ఓర్పు నశించి పోయింది.

అన్నపూర్ణ ప్రతిచర్యా అతనికి విసుగనిపిస్తోంది.

ఆమె మసకచీకటినే మేలుకొంది. ఇల్లూ వాకిలీ తుడిచి కళ్ళాపి చల్లింది. అంట్ల గిన్నెలన్నింటినీ పంపుక్రింద శుభ్రంగా కడిగి వంటింటికి చేరవేసింది. పొట్టు పొయ్యిక్రింద మంటవేసి వేణ్ణీళ్ళు కాచుకుంది. కుంకుడు కాయల్ని పొడుం చేసి కంచు

గిన్నెలో నానవేసింది. మొఖం నిండా పసుపు పట్టించింది. ఇదంతా పూర్తయ్యేసరికి ఏడు కావచ్చింది.

అప్పుడే లేచిన శ్యామలరావు కడుపులో ఎలుకలు పరుగులు తీయసాగేయి. భార్య ఎంతకీ వచ్చే సూచనలు కనిపించక పోయేసరికి గొంతు చించుకొన్నాడతను.

''పూర్ణా!''

''వస్తున్నానండీ!'' అంటూ లోనికి రావడం కాదు అరవటం కూడా మరచి ఆ అవతారం చూసి

నికేఅరపులు? పొద్దున్నే సుప్రభాతంలా!''

ఇక ఆ విషయాన్ని పొడిగిస్తే అన్నపూర్ణ రూపంలో దైవత్వం కనిపిస్తుందన్న భయంతో మాట మార్చాడు శ్యామలరావు.

''నిన్న సాయంకాలం మనప్రక్కింటి శంకరంగారి పనిమనిషిని మనింట్లోకూడా పనిచెయ్యమంటూ చెప్పాను. అదొస్తుంది కదా! మళ్ళీ పనులన్నీ నీవే చేసుకోక పోతే నేం?'' సిగరెట్ వెలిగించుకొంటూ అన్నాడతను.

మనింటి పుల్లకూర పుల్లగా కాక పొరుగింటి పుల్లకూరలా తియ్యగా వుంటుందా? ఒక్కసారి పాత్రలు మార్పిడి చేస్తేసరి!

కొచ్చింది అన్నపూర్ణ. తలంటుకుందేమో ఆరబెట్టుకోవటానికి జుత్తును విరబోసుకుంది. మొహం నిండా పసుపూ, నుదుటిన కాసంత బొట్టూ, విరబోసుకున్న జుట్టూ. పూర్ణ నా రూపంతో చూచేసరికి మండుకొచ్చిం దతనికి.

''తల స్నానానికి షాంపూ వాడమనీ, మొహానికా పసుపును పులుముకోవద్దనీ చిలక్కి చెప్పినట్లు ఎన్నిసార్లు చెప్పానీకు? మళ్ళీ ఏమిటీ అవతారం?'' అరిచాడతను.

''మరిచిపోయానండీ. అంత మాత్రా

దేవుడిముందు పూజా సామగ్రిని సర్దుకుంటూ అంది అన్నపూర్ణ.

''ఆ పనిదాన్ని మనింట్లో పని చేయమంటానికి మీ మనసెలా వొప్పిందండీ? చింపిరి జుట్టూ, పాడువాసన అదీనూ! రోజూ అంటుగిన్నెల్ని సరిగ్గా తోమటం లేదనీ, ఇంటిని శుభ్రంగా తుడవటం లేదనీ శంకరంగారిభార్య నాతో అంటూనే ఉంది. అలాంటి అంట్లముండని మనింట్లో పనికి పెట్టుకోవట మేమిటి? అసలింతకీ మనకు పనిమనిషెందుకు? చేసేదాన్ని నాకు లేని శ్రమ మీ కెందుకు? అయినా రమ్మ

న్నారుగా! వచ్చివెళ్ళింది లెండి! ఇవాళ సరే శ్రావణ శుక్రవారం. దరిద్రపు మొహమూ ఆడీనూ. రేపట్నించి రమ్మనమని పంపించాను లెండి.''

శ్యామలరావుకు ఆదేవుడిపటం ముందు అన్నపూర్ణ చేస్తోన్న జాప్యం ఏమీ నచ్చలేదు. ఆవిడ వ్యవహారం అంతకన్నా నచ్చలేదు. కోపాన్ని దిగమింగుకొంటూ లేచి మొహం కడుక్కోవటానికి పంపుదగ్గరికెళ్ళేడు. పంపు ప్రక్కనే పిట్ట గోడపై అన్నపూర్ణ పళ్ళు తోముకొని పెట్టిన వేపపుల్ల కనిపించింది. ఆమెకోసం కొనుక్కొచ్చిన టూత్ బ్రష్ చాలాకాలంగా అలమెరాలో అలాగే అఘోరిస్తూంటం జ్ఞాపకం వచ్చిందతనికి.

దంతధావనం వగైరాల్ని తెముల్చుకొని లోనికొచ్చిన శ్యామలరావుకు అన్నపూర్ణ పూజ యింకా పూర్తవకపోటం చూచి అందాకా దిగమింగిన కోపంకాస్తా వెలికి వచ్చింది. కాని ఆమెమీద తనకోపం ఎంతమాత్రమూ పని చేయదన్న నిజం తెలిసి ఆ కోపాన్ని విసుగులోకి మార్చుకున్నాడతను.

''ఆహా ఈ పూజా పునస్కారాలివాళ ముగిసేట్టులేవు నా కడుపు కాలిపోతోంది. ఎనిమిదయినా యిన్ని కాఫీ నీళ్లు కూడా నోచుకోలేదు నా బ్రతుకు!'' కుర్చీలో విసురుగా వాలిపోయాడతను. అయిదు నిమిషాల తర్వాత అన్నపూర్ణ పాలగ్లాసుని తీసుకునివచ్చి అతనిముందున్న బల్లపైన పెట్టింది.

''నాకు పాలొద్దు మొర్రో అన్నా వినిపించుకోవేం? ఒక కప్పు కాఫీని నా మొహాన కొడితే నీ ముల్లేం పోదు.''

''ఉదయాన్నే పాలు త్రాగటం వంటికి మంచిదండీ. మరో అరగంట పోయాక కాఫీ యిస్తాను కాని యిప్పటికివిమాత్రం తీసుకోరూ?'' అతని ప్రక్కనే కుర్చీచేతిపై చేరగిలబడి గోముగా అంది పూర్ణ. శ్యామలరావు చల్లబడిపోయాడు. వేడివేడి పాలను మంచినీళ్ళలా గటగటా త్రాగి గ్లాసును ఖాళీచేశాడు.

మరో పదినిమిషాలకు పొగలు కక్కుతోన్న ఉప్మా ప్లేటుని అతని ముందుంచింది పూర్ణ. ఉప్మాను చూస్తూనే అతని

### లేస్లు

● ''మనిద్దరం ఒకళ్ళనొకళ్ళు మెచ్చుకునే సంఘంగా ఏర్పడుదాము. నీ కళ్ళు ఎంతో అందమైనవి....నాలో నీకు కనిపించే గొప్ప ఏమిటి?'' అన్నాడు ప్రియుడు.
''నీ ఉత్తమాభిరుచులు!'' అన్నదామె.

మొహంలో అముదం త్రాగిన కళలు కదలివెళ్ళాయి.

"ఎప్పుడూ ఈ ఉప్మాయేనా? నిన్న తెచ్చిన బ్రెడ్ ఏమయింది? ఆ జామ్ అలా పాడవ్వాల్సిందేనా? బ్రెడ్‌ని తెచ్చినప్పుడల్లా అది బూజు పట్టిపోవాల్సిందే కాని తినేయోగం లేదు కదా? ఈ ఉప్మాను తీసుకెళ్ళి నీవు తినేసెయ్! ఆ బ్రెడ్ ముక్కల్నిలా పట్రా!" అన్నాడు శ్యామలరావు.

అన్నపూర్ణ అతన్ని వారించింది. ఆ రొట్టెని తింటే నిమిషంలో జీర్ణమయిపోతుందనీ, సాయంకాలం ఆకలవచ్చనీ. ఉప్మా అయితే మధ్యాహ్నందాకా కడుపులో కాస్త ఆధారంగా వుంటుందనీ ఎంతో నచ్చచెప్పినా అతను వినిపించుకోలేదు. మలిన వదనంతో బ్రెడ్ ముక్కల్ని, జామ్‌సీసానీ అతని ముందుగా పడవేసి లోనికెళ్ళిపోయింది.

అదే తెల్లవారుఝామున....

పనిమనిషి తలుపుతట్టిన చప్పుడు విని విసుగ్గా లేచికూచుంది వసంత. చేతికున్న


# పన్నుల భారం తగ్గింది!

బ్యాంకులో డబ్బు దాచుకుంటే—

1. డిపాజిట్లమీద రాబడే వడ్డీ రు. 3,000ల వరకు పన్ను లేదు.
2. బ్యాంకులో ఉంచుకొన్న డిపాజిట్లమీద రు. 1,50,000ల వరకు ఆస్తి పన్ను లేదు.

మంచి వడ్డీ మీకు చేకూరుతుందిగూడా. సేవింగ్సు డిపాజిట్లమీద సంవత్సరమునకు 4% వడ్డీ, ఫిక్సెడ్ డిపాజిట్లమీద కాల పరిమితినిబట్టి సంవత్సరమునకు 7¼% వరకు కూడ వడ్డీ లభిస్తుంది. మత ధర్మదేవాలయ వగైరా డిపాజిట్లకు ½% అధికంగా లభిస్తుంది ఈ సదవకాశాన్ని వినియోగించుకోండి.



కె. గోపాలరావు
ఛైర్మెన్
యం.వి. సుబ్బారావు
జనరల్ మేనేజరు

దీ ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు. సుల్తాన్ బజార్,
హైదరాబాదు.

ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక బ్రాంచీలుగల బ్యాంకు

RDEAB1480TEAR

వాకిట్లోని చిన్నముగ్గు నాలుగంకెల పైన తిష్టవేసింది.

"ఇంత ఎర్లీగా రావాలా? దీందుంప తెగ!" అనుకుంటూ లేచివెళ్ళి తలుపు తీసింది. పనిమనిషి లోనికొచ్చి చీపురికట్ట తీసుకొని వాకిలి తుడవటానికి వెళ్ళింది. వసంత గబగబా వంటింట్లో కెళ్ళి అంట్ల గిన్నె లన్నింటినీ పంపుదగ్గర పడవేసి వెళ్ళి మళ్ళీ దుప్పటి కప్పుకొంది.

ఆవిడ భర్త శంకరానికి తెల్లవారు జామున్నే మసకచీకట్లో నిద్రలేవటం అల వాటు. అతను లేస్తూనే పెరట్లోకి వెళ్ళి వేపచెట్టునుంచో పుల్ల విరుచుకుని పండ్లు తోముకుంటూ పంపునీరుపారేచోట వేసిన వంగ పాదుల మళ్ళు తడపటం కద్దు. మొహం కడుక్కున్న కాసేపటికి కడిగిన గిన్నెలన్నీ వంటింట్లో పెట్టిన పనిమనిషే అతని కో కప్పు పాలు కాచియిస్తుంది. అవి తాగాక షేవింగూ, స్నానం వగయి రాలు ముగించుకునేప్పటికి దాదాపు ఏడవు తుంది. అప్పుడు లేస్తుంది వసంత.

పాచి మొహంతోనే లేచివెళ్ళి స్టవ్‌ని వెలిగించి నాలుగు బ్రెడ్ ముక్కల్ని దోరగా కాల్చి. వెన్న పూసి ఓ ప్లేట్లో పెట్టి వెళ్ళి భర్త కందించి టూత్‌బ్రష్ తోనూ. షాంపూసీసాతోనూ బాత్‌రూంలో కెడుతూం దావిడ.


అసలే ఎలుక తోకలాగా వున్న ఆ జుత్తుకు షాంపూ వాడవద్దు మొర్రో! అంటూ శంకరం ఎంత మొరబెట్టుకున్నా ఆవిడ వినిపించుకోదు. కుంకుడుకాయల్నీ సీకాయపొడుంనీ వాడటం తమ కలవాటు లేదనీ, తమ యింటావంటా ఎవరూ, ఎన్నడూ వాడిఎరగరని, తనకు వాడటం ఎంత మాత్రమూ యిష్టంలేదని నిర్మొహ మాటంగా భర్తకు చెప్పేసిందావిడ.

సన్నని దానిమ్మగింజల్లాంటి పళ్ళ చిగుర్లు గీరుకుని రక్తం వెలికివచ్చినాసరే బ్రష్ నలాగే వాడటమూ, వద్దంటే మొండికేయటమూ చేసే వసంత వ్యవ హారం శంకరానికి నచ్చదు. పళ్ళసందుల్లో ఉండిపోయిన పాచిని శుభ్రంచేయటానికి వేపపుల్ల పనికిరాదని వాదిస్తూందావిడ.

"వెంట్రుకలలా రాలిపోతున్నాయి కదా! ఏ మందార నూనెనో, గుంటకలిగ రాకు నూనెనో తలకు మర్దనా చేసుకోరా దటోయ్ అని శంకరం సలహాయిస్తే వసంత మొహంలో అసహ్యం నిండి పోతుంది.

పత్రికల్లో కేశ వృద్ధికని వెలువడిన ప్రతి ప్రకటన మేరకూ ఆవిడ ఆ ఔష ధాలకోసమూ, నూనెలకోసమూ తగలేసిన డబ్బు అంతా యింతా కాదు. కనీసం ఒక్కసారన్నా వాడి చూడమంటూ తాను ఏ తైలాన్ని తయారు చేయించుకొచ్చినా వినిపించుకోలే దావిడ.

"మనింట్లోనే గేదె వున్నపుడు కడుపు నిండా పాలు త్రాగక ఉదయంనుంచీ ఆ




కాఫీ లెందుకు?'' అంటాడు శంకరం.

ఆవిడ లేచింది మొదలు కనీసం అర డజను సార్లన్నా కాఫీ త్రాగుతుంది

''స్నానం చేశాక ఆ దేవుడి పటం ముందు అగరొత్తి వెలిగించకూడదా?'' అని అతనంటే ''ఆపని మీరేచెయ్యండి!'' అంటుం దావిడ.

స్టౌవ్, ప్రెషర్ కుక్కర్ల సాయంతో శంకరం ఆఫీసుకు వెళ్ళేలోగా నిమిషాల మీద వంట ముగించి వేస్తుంది.

ఆ చప్పిడికూడు శంకరానికి నచ్చదు.

ఉదయమనగా తిన్న ఆ నాలుగు రొట్టె ముక్కలకి బదులుగా ఎంతో బ్రతిమి లాడితే గాని ఎన్నడో ఓ సారి తెలుగు టిఫిన్ పెడుతుంది. ఇక వుదయం ఆ నాలుగు మెతుకుల్ని కాస్తా గొంతులో పడవేసుకుని వెడితే సాయంత్రం దాకా అతనిక్కలిగే ఆకలికి అంతుండదు

ఆ రోజు భోంచేసే ముందు పళ్ళెం వంక చూచాడు శంకరం రాత్రి భోజ నంలో మిగిలిన అన్నం మెతుకులు ఎండి పోయి పళ్ళాన్ని అక్కడక్కడా కరిచి పట్టుకుని ఉన్నాయి.

''ఇదేంటి వసూ! యిది కడిగిన పళ్ళే మేనా?''

''కాక మరేంటను కున్నారు? పని మనిషి ఉదయాన్నే శుభ్రంగా కడిగిపెట్టి పోయింది.

''ఐతే యిదేంటి.'' పళ్ళాన్ని వసంతకు చూపాడతను అది చూస్తూనే దిగ్గునలేచి పెరట్లో కెళ్ళింది వసంత. ఆ తర్వాత పెరట్లో వసంతకీ, పనిమనిషికీ మధ్య

తగవు అరగంట దాగా ముగియదని శంక రానికి తెలుసు. ఆఫీసు టైమవుతుందన్న భయంతో మరో పళ్ళాన్నందుకుని తానే వడ్డించుకున్నాడు శంకరం.

ఎలాగో భోజనం ముగించుకుని శంక రం ఆఫీసు కెళ్ళిపోయాడు. వసంత వెం టనే వెళ్ళి పనిమనిషి విషయాన్ని అన్న పూర్ణ చెవిన వేసింది. ఆ మధ్యాహ్నం శ్యామలరావు భోజనానికి వచ్చినపుడతనికా విషయం చెప్పింది అన్నపూర్ణ.

"ఇంకేం దాన్ని కాస్తా మనింట్లో పని చెయ్యమని ఎలాగు చెప్పానుగా. అక్కడ లాంటి పొరపాటు పనులు చేసి చీవాట్లు తింది కాబట్టి మనింట్లో అలాంటి పనులు చేయక పోవచ్చును" అన్నాడు శ్యామల రావు

అన్నపూర్ణ అతన్ని కొరకొరా చూచింది.

ఆ మధ్యాహ్నం ఆఫీసు కెళ్ళగానే శంకరం వాళ్ళాఫీసుకు ఫోన్ చేశాడు. శ్యామలరావు. శ్యామలరావు ప్రపోజ్ చేసిన సినిమా ప్రోగ్రాం కనుగుణంగా శంకరం కూడా సాయంకాలం పెందరాళే యింట్లో చేరాడు.

అన్నపూర్ణ లేతాకు పచ్చరంగు వెం కటగిరి చేనేత చీరెనిపదులుగా కట్టుకుంది. మెళ్ళో వొంటి పేటగొలుసూ, నుదుట కాసంత బొట్టూ. కళ్ళనిండా కాటుకా, తలలో మల్లెలదండా, వాలు జడా, ఆకు చెప్పులూ వేసుకుని ఎంతో సింపుల్‌గా బయలుదేరింది.

శ్యామలరావు సూటూ, బూటూ వేసు కొన్నాడు.

శంకరం మామూలు నూలుపాంటూ షర్టూ ధరించాడు.

వసంత ఎలా వేసిందో ఏమో నడి నెత్తిన చిన్నకొండలాంటి కొప్పువేసింది. ఆ ముడికో ప్రక్కగా వారగా ఓగులాబి మొగ్గని తురిమింది. కనకాంబరం రంగు నైలెక్సు కాంబినేషన్ చీరా, బ్లౌజుల్నీ, ఎత్తుమడమల జోళ్ళనీ ధరించింది, ముఖంలో ఉండీలేనట్టుగా పెట్టుకున్న నేచు రల్ కలర్ బొట్టూ, నడుమంతా కనిపిం చేట్టుగా కట్టిన బిగుతు చీరకట్టూ, పెదా

## ఎక్స్ పీయరెన్స్

- "నువ్వు అబద్ధాలు చెప్పావు. అబద్ధలాడే వాళ్ళకు యీ కంపెనీ ఏం చేస్తుందో తెలుసా?" అన్నాడు మేనేజర్.
"తెలుసు సార్! పెరిగి పెద్దయ్యాక వాళ్ళను సేల్స్‌మెన్స్‌గా పంపుతుంది!" అన్నాడు ఆఫీసు కుర్రాడు.



లకు రంగూ. హేండ్ బ్యాగూ అంతా ఆట్టహాసంగా బయలుదేరింది

వసంతను చూచిన శ్యామలరావు కళ్ళకి అన్నపూర్ణ ఆనటం లేదు. అన్నపూర్ణ విరాడంబరతకు శంకరం మనసులోనే జోహార్లు అర్పించాడు.

శ్యామలరావు వేసిన సూటుని చూచి వసంతకి శంకరం ఎందుకూ కొరగాని వాడిలా తోచాడు. ఆ భావం అమెలో కదలగానే ఎంతో ఉత్సాహంగా ఉండాల్సిన ఆవిడలో ఉదాసీనత ఏర్పడింది.

శంకరంలా తనభర్తకూడా సింపుల్‌గా

ఎందుకుండలేరోనన్న సమస్య అన్నపూర్ణని వేధించింది.

త్వరగా రిక్షాలు దొరక్క హాలుకాలస్యంగా చేరిన వీరికి టికట్లు దొరికే సూచన కనిపించలేదు క్రొత్త సినిమా కావటంతో రద్దీ ఎక్కువగా ఉంది. చివరికి ఆట మొదలయాక, టికట్లు దొరక్క, మొహాలు వ్రేలాడేసుకొని మర్నాడు పెందరాళే హాలు చేరుకోవాలని నిర్ణయించుకుని ఎవరింట్లోకి వారు చేరుకున్నారు.

ఆరాత్రే రెండిళ్ళలోనూ భార్యాభర్తల మధ్య మనస్పర్థలూ, ఉద్వేగాలూ తాండవం చేశాయి.

"ఏం నువ్వుకూడా ఆవిడలా నాజుగ్గా ఎందుకుండలేవేంటి? చీర అంత వదులుగా కట్టటం ఎందుకు? నువ్వుకూడా జుట్టు ముడివేసుకోరాదా?" అంటూ కూచున్నాడు శ్యామలరావు

"ఏం మీరూ ఆ శంకరం గారిలా సింపుల్‌గా ఎందుకుండ కూడదు? బోలెడు డబ్బు తగలేసి ఆ సూట్లు కుట్టించకపోతేనేం. ఆ వైలూ, డబ్బేలూ తగలేసి నాతా నైలెక్సు చీరలు కొనకపోతేనేం?" అంటూ వాదించింది అన్నపూర్ణ.

"ఆవిడ్ని చూడరాదూ. ఎంత సింపుల్‌గా ఉంటుందో? అలా ఉంటే ఎంత నిర్మలంగా కనిపిస్తారో తెలుసా? నీలా అధునాతనంగా, దాబుసరిగా మసత్తేనే గాని మనుషుల్లో అందం కనిపించదా ఏవిటి? షాంపులూ. హెరాయిల్సూ. లిప్‌స్టిక్కులూ నువ్వూనూ. ఇలాంటి కాస్మెటిక్స్‌కే డబ్బంతా తగలేస్తున్నావ్! నేనెంత ఖర్చు తగ్గించుకోవాలని నా మటుకునేను సర్దుకుపోతున్నానో. నీ ఖర్చులంతకంతకూ ఘోరంగా పెరిగిపోతున్నాయ్!" అన్నాడు శంకరం.


"అవును! అవున్లెండి! ఆడిపోసుకోడానికీ, మాటలు పడటానికీ నేను దప్ప మీ కింకెవరున్నారు? మీ సంపాదనంతా నా కాస్మెటిక్స్‌కే సరిపోతుంది. అంతేలెండి! సూట్లుకుట్టించుకొండో! అంటూ ఎన్నిసార్లు నేనరించింది మీకు జ్ఞాపకం ఎందుకుంటుంది లెండి!" అంటూ తలగడలో తలదాచుకుంది వసంత.

అలా ఆ రాత్రంతా అల్లకల్లోలంగానూ. ఆలోచనలతోనూ గడిచి రెండిళ్ళలోనూ ప్రశాంతంగా తెల్లవారింది.

ఏడింటికి నిద్రలేచిన శ్యామలరావు అన్నపూర్ణ యింకా ముసుగుదన్ని పడుకుని ఉంటం చూచి ఆశ్చర్యంతో కొయ్యబారిపోయాడు పెరట్లో పనిమనిషి అంట్లు తోముతోన్న చప్పుడు వినవస్తోంది.

నాలుగింటికే లేచి పెరట్లోకి వచ్చిన శంకరం ఆ సమయంలోనే అంట్లు తోముతోన్న వసంతని పంపు దగ్గర చూచి రిచ్చవోయాడు.

"పూర్ణా! పూర్ణా! ఏమయింది నీకు! ఇంకా




లేవవేం? ఆకలవుతోంది నాకు! నీవు లేచే దెప్పుడు? పాలు కాచేదెప్పుడు? నాకు యిచ్చేదెపుడు?'' అంటూ లేచాడు శ్యామల రావు.

''నన్ను డిస్టర్బ్ చేయకండి ప్లీజ్! పాలేంటి? పనిమనిషుందిగా? వెళ్ళి కాఫీ కాచివ్వ మనండి '' అంది అన్నపూర్ణ.

శ్యామలరావు మరింత ఆశ్చర్యంతో నిలువు కళ్ళేశాడు. ఆమెలో నిన్నటి దాకా ఏ మార్పునయితే తాను కోరేడో అదే పొడసూపటం గమనించి ఆనందించే డతను. వెళ్ళి క్రొత్తగా పనిలో కొచ్చిన పనిమనిషి చేత కాఫీ పెట్టించుకుని కషాయంగా ఉన్నదాన్నే అమృతంలా సేవించాడు.

అంట్లు తోమడం పూర్తిచేసిన వసంత వేపపుల్లతో దంతధావనం చేసింది కుంకుడుకాయల పొడుంతోనూ, పసుపు ముద్దతోనూ బాత్‌రూంలో కెళుతోన్న వసంతను చూచీ చూడనట్లు నటించాడు శంకరం.

ఆ తర్వాత శ్యామలరావుకు అన్నపూర్ణ లేచి ఎంతో కాలంగా దాచి ఉంచిన టూత్ బ్రష్‌తో మొహం కడుక్కోవటమూ షాంపూతో, (నిన్నటి రోజునే తలంటు కున్నప్పటికినీ) మళ్ళీ తలస్నానం చేయటమూ చూచి ఎంతో సంతృప్తినందాడు. ఆ తర్వాత అడక్కుండానే రొట్టెముక్కల్ని దోరగా కాల్చి దానికి కావల్సిన సరంజామాతో టిఫినందించింది ఆఫీసుకెళ్ళే లోగా అరడజను సార్లు కాఫీలందించింది. తానూ త్రాగింది. పదింటిలోగా భోజనం పెట్టి భర్తను ఆఫీసుకు పంపించింది.

శంకరం మనస్పుదయం నుంచీ ఉల్లాసంగా ఉంది.

సింపుల్‌గా ఉంటంలోని మంచి తనం ప్రయత్న పూర్వకంగా వసంతకు బోధపడింది.

శ్యామలరావుకు అన్నపూర్ణలోని మార్పు ద్వారా కలిగిన ఆనందం అంతా యింతా కాదు.

ఎన్నడూ లేని ఈ క్రొత్త పద్ధతుల్ని వలంభించటం ద్వారా ఏర్పడిన ఎనలేని ఆయాసమూ, ఆత్మవంచనా అన్నపూర్ణని బాధించసాగాయి.

సాయంత్రం సినిమాకెళ్ళే వేళలో మాత్రమే అన్నపూర్ణలోని మార్పు ఎబ్బెట్టుగా తోచింది శ్యామలరావుకి

అన్నపూర్ణ పల్చని నైలాను చీరని కట్టింది. ఉల్లిపొరలాంటి చీరలోంచి పరికిణీ అంచులూ, మడతలూ కొట్టవచ్చినట్టు కన్పిస్తోన్నాయి. నెత్తిపై బుట్ట బోర్లించిన నట్టుగా ముడి వేసింది. ఎన్నడూ బయటికి తీయని హేండ్ బ్యాగ్‌నీ, ఏనాడో మూలబడవేసిన ఎత్తు మడమల చెప్పుల్నీ వెలికి తీసింది. మనస్సులో బాధగా ఉన్నా తెచ్చుకున్న ఓరిమితో పెదాలకు కొద్దిగా రంగుపూసింది.

శంకరం. వసంతలన్నపూర్ణని అదోలా చూడటం గమనించిన శ్యామలరావు వదనం ఖిన్నమోయింది. అందాకా అన్నపూర్ణలో ఎంతో సౌమ్యరూపాన్ని చవి చూచిన అతని క్రొత్త రూపంలో ఆవిణ్ని చూడటాని కతని మన సొప్ప లేదు.

వెనుకంజె వేస్తూనే రిక్షాల్ని పిలువనున్న శంకరాన్ని వారించి ఓ క్షణం వెనక్కి రమ్మంటూ పూర్ణని యింట్లోకి తీసికెళ్ళాడు శ్యామలరావు.

అయిదు నిమిషాల తర్వాత అన్నపూర్ణా: శ్యామలరావు లిరువురూ బయటికొచ్చేరు. అన్నపూర్ణ ఎప్పటిలా నిన్న సాయంత్రం సినిమాకు బయల్దేరినపుడు ఎలా ఉందో అలాగే సింపుల్‌గా వెలికి వచ్చింది.

మార్పల్లా శ్యామలరావు లోనూ. వసంతల్లోనే కన్పించింది శంకరానికి.

శ్యామలరావు కూడా మామూలు నూలు గుడ్డల్లో తెల్లగా ధగధగా మెరిసిపోతున్నాడు.

వసంతకూ, అన్నపూర్ణకూ అలంకరణలో ఏ మాత్రం తారతమ్యమూ గోచరించలేదు.

విషయం అర్థం చేసుకున్న నలుగురూ నిష్కల్మషంగా నవ్వుకున్నారోసారి అందరి మనసుల్లోనూ ఉల్లాసం ఉరకలు వేసింది.

రిక్షాలు వచ్చాయి. వారితోబాటుగా సినిమాహాలు వైపు వెళ్ళేయి. •